# "సమానధర్మా"

శ్రీ ఐ. వరదాచార్యులు


ఇతరవ్యాసంగాలు లేనపుడు పత్రికలు చూస్తాను. ఐనా పత్రికలను చూస్తేగాని దినం వెళ్లనంతటి నిషా గలవాణ్ని కాను నాకు పెద్దశాస్త్రపాండిత్యం లేకపోవటం. వల్ల ఏశాస్త్రీయవిషయాలైనా పత్రికల్లో చర్చించబడ్డా చూచ్చేదిలేదు. డైలీపేపర్లయితే న్యూసు, వీక్లీ మంత్లీలైతే కథలూ మొదలయినవీ చూస్తాను. క్రమంగా యిలా కొంతకాలం జరిగాక నాకూడ రచయితనౌదామన్న కుతూహలం కలిగింది. కొంతమంది రచయితల కథలు నాకు చాలా ప్రోత్సాహాన్నిచ్చాయి. ఉపక్రమోపసంహారమైనా లేని ఈపాటి రచనలు వ్రాయడం నాకుమాత్రం సాధ్యంకాదా అనిపించింది. అంతటితో రచనకు దొరకొన్నా. ఇతరుల ననుకరించడంగాని ఏవిషయంలోనూ, గ్రంథచౌర్యాలుగాని చేయదలంచలా. ఏది ప్రారంభించినా చాలా జోరుగా వ్రాసి పూర్తిచేసేవాణ్ని. చివరకు యోచనచేసి చూద్దునుగదా ఏరచయితల మక్కికునో నిల్చేది. చస్తే స్వతంత్రరచన తయారుకాలా? తింటేగాని రుచి తెలియదు. దిగితేగాని లోతు తెలియదు. ?

రచయితనైన నేనే గుణగ్రహణకు దిగితే ఓపట్టాన ఏవిషయం తేలేట్టులేదు. అందువల్ల ఒక బాధ్యత రసికులపైన వేసి నేను వచనకుమాత్రమే సిద్ధపడ్డాను. కొంతబరువు హృదయంనుంచి తొలిగిందిగాని ఇది స్వతంత్రరచనేనా కాదా అన్న శంక నన్ను విడిస్తేనా! సరే ఎలాగైనా 'యేనామ కేచిదిహ నః ప్రథయంత్యవజ్ఞాం జానంతు తే కిమపి తాన్ప్రతి నైష యత్నః' అనుకుని వ్రాశాను. నా రచనలు చాలా పెరిగాయి. ఇవన్నీ పెట్టెలో బెట్టి పూజించడానికే నేను వ్రాసింది? విమోచనమార్గం ఇదకాలిగా మరి.

**మా మిత్రుడు శాస్త్రి మార్కెట్లో ఒక కథకుడిగా గిట్టింపౌతున్నాడు. ఇతను చెత్తాఖోర్ కథల్లు చెప్పడంలో** సిద్ధహస్తుడు. చెత్తాఖోర్ వ్రాతల్లో అందె వేసినచేయి. ఈయనసాయంతో ముందుకు వేశాలనకుని ఓరోజు దూరపుపేటలో యితని యింటికి వెళ్లాను. షుమారు 5-30 ఐంది. సాయంత్రం. నల్గురైదుగురు మిత్రులతో ఏవో కోసేస్తున్నాడు. నేను కన్పించగానే 'ఏమోయ్! రా కూచో' అని ఓ కుర్చీ చూపాడు. నెమ్మదిగా కూచుని వారి సంభాషణ విన్నాను కొంచెంసేపు. వీరంతా మా మిత్రుణ్ణి తలదన్నగలవారే గాని తక్కువవా రెవరూ లేరు. వీరి ప్రసంగాన్ని బట్టి ఒక్కొక్కరు ఒక్కొక్క పేరుగల కథల పత్రికలను గుత్తగొన్నట్లు అర్థమయింది. వీరి సంభాషణలు వింటుంటే నాకు గుండె బేజారైంది. అసలు ముందు ఖుబర్లకామరాజులు కొందే రచయితలు కారేమో అనుకున్నా.

రాత్రి 7-30 కి అంతా వెళ్లిపోయారు. మాశాస్త్రి, కొంచెం తీరిగ్గా 'ఏమోయ్! బ్రదర్ , పనిమీదొచ్చావ్' అన్నాడు. ఎనిమిదిగంటలు కాబోతున్నది నేను మళ్లా మాపేటకు రావాలి. ప్రొద్దుబోతుందన్న భయంతో క్లుప్తంగా సమాచారం చెప్పాను. 'ఓస్! ఇంతేగదా! ఇపుడు వ్రాసేవారంతా

(22 వ పేజీ చూడుడు)



వాషింగ్‌టన్‌లోని నేషనల్ ఎయిర్‌పోర్టులో, చిలి అధ్యక్షుడు గాబ్రియెల్ విడేలాను అధ్యక్షుడు ట్రూమన్ ఆహ్వానిస్తున్నాడు.

# "సమానధర్మా-"

(19 పేజీ తరువాయి)

దండీ, బాణుడూ, భాసుడూ, గుణాఢ్యులూనా ఏమోయ్! నీకు చేతనైంది వ్రాయి. మంచో చెడ్డో నీరచన నీది. ఆపాటి ధీమా లేకపోతే రచయితే కాలేవు. మేమంతా పాడిచేస్తున్నామా ఏమిటీ.

'మీరు నారచనలకో ప్రకటన యోగ్యత కల్గించాలి సుమా' అన్నాను.

'నీకో ఉపాయం చెబుతా విను' మున్ముందు ప్రతివాడూ కొంచెం శ్రమపడాలి. పేరొచ్చింకో ఏ తుక్కయినా చెల్లుబాట వుతుంది. నీవు ముందో పదికథలు వ్రాయి. ఒకొకథానికి పదికాపీలు దీయి పదిపేపర్ల వారికి పదిరచనలూ ఒకొక కాపీ బంపు. ఓ నెలమాడు. ఏ పేపర్లోనైనా పడిందేమో? మరో నెలలో అదే ఆర్టికిల్స్ తలలు మార్చిపంపు. ఇలా బంపుతూంటే పది మాసాలవరకూ 10 పేపర్లకు పది ఆర్టికిల్స్ పంపించినట్లవుతుంది. ఎవరో ఒకరు వెయ్యకుండా వుంటారా! ఏపత్రికా ఎడిటరేనా కన్పించితే పరిచయం లేకపోయినా వున్నవాడిలా మాటాడు. నీ ఆర్టికిల్ విషయం మృదువుగా పల్కరించివిడు. కొంచెం తీరిగ్గా ఏ ఎడిటరైనా కన్పించాడూ ఏకో ధోరణిలో దించి వారి పత్రిక గొప్పను వారి గొప్పను ప్రశంసించు. ఏదేనా పత్రికా ఎడిటర్ మిత్రుడితో 'తోకంట నారాయణ' అన్నట్లు తిరుగుతూ వారు ఎడిటర్‌తో కలిసేటపుడు నీవూ వెంటవుండు. చివరకు తిరిగి వెళ్లేపుడు 'మా ఆర్టికల్ వొటి వచ్చింది. కొంచెం చూడండి' అని అడుగు. కొంచెం చౌకపారు పేపర్లేవన్నావుంటే మీరు ప్రకటించే అవకాశంలేకుంటే నా ఆర్టికిల్ తిప్పిపంపండి'అని వ్రాస్తే కొంచెం గౌరవంగా వుంటుంది. ఇలా ఏవేవో సలహాలిచ్చాడు.' సరే వెళ్లొస్తానని బయలుదేరి కొంచెం నడిచా. మళ్లా వెనక్కు పిలిచిల్లా చెప్పాడు. ప్రతిపేపర్‌లోనూ ఓ ప్రకటనుంటుంది. మంచికాగితాలమీద ఓవైపున విడివిడిగా వ్రాసిపంపాలని. నీవు అలా వ్రాశావో వెంటనే అర్థం చేసుకుంటాడు ఎడిటర్ వీడెవడో క్రొత్త వ్రాయసగాడని. అందువల్ల ఏ సన్యాసికాగితాలపైనో వ్రాసి పంపు. తెలిసేట్టూ వ్రాయకు. ఇది ఆ వృత్తిలోని కిటుకు.

సరే ఈ సలహాలన్నీ దీసుకుని కొంప చేరాను. రెండోరోజే దగ్గర పోస్టాఫీసుకు వెళ్లి మూడుకాన్నచీట్లు, అర్ధణా, కానీ చీట్లన్నీ కొన్నాను. 'శుభస్య శ్రీఘ్రమ్' అని ఆనాడే ప్రారంభించాను నా రచనా ప్రపంచంతో పత్రికాఫీసులు నింపడానికి. ఆంధ్రదేశం నలుమూలలావున్న పేపర్ల అడ్రసులన్నీ ఓలిస్టుకింద వ్రాశా. రోజూ రెండు బుక్‌పోస్టు చేశేవాణ్ని. దగ్గరవున్న పఠనాలయంలో పేపర్లు తిరగవేయడం మొదలుపెట్టా. ఒకనెలకల్లా పోస్టల్ వాళ్లకు నా పేరు బాగా తెలిసింది. వెను దిరిగివచ్చిన బుక్‌పోస్టేదయినావుంటే కళ్లు మూసకుని మా యింట్లో యిచ్చేవారు. నేను పంపేవో, నాకు వచ్చేవో పోస్టాఫీసులో నా బుక్‌పోస్టో టంగాల్సిందే. ఆరుమాసాలయినా ఏ ఎడిటరూ ప్రకటించలేదు.

చివరకు విసుగెత్తి ఓ నిర్ణయాని కొచ్చాను. నేను వ్రాసే వ్రాతలు నాకూ ఎడిటర్‌కూ ఏకొంచెమో అర్థం కావడమే నా వెనుబాటుకు కారణం అనకున్నాను. వెంటనే నా కర్థంగాని స్జబెక్టు వెదికాను. చివరకు కౌటిల్యుని అర్థశాస్త్రంపై వ్రాశాను. ఏంరాశానో నాకే తెలియదు. నాకు రాబోయేదల్లా మూడు కాన్ల నష్టమేగదా అనుకుని రెండుపేపర్లకు బంపా. చాలకాలంచూచి ఏ పేపర్లోనూ ఒక ఆర్టికలూ పడక విసుగెత్తడాన పేపర్లు చూడ్డం మానివేశాను. తర్వాత కొన్ని నెల్లకు ఓరోజు వెళ్లి తిరగేస్తునుగదా ఓ పేపర్లో నా పేరుతో కౌటిల్యుని అర్థశాస్త్రవిమర్శ ప్రకటితమయింది. నా కళ్లు నేను నమ్మలేక ఒకటి, రెండు, మూడుదపాలు చదివాను. చివర కెలాగైతే నేమి ఎడిటర్‌కూ, నాకూ కూడా అర్థంగాని వ్రాత వ్రాయకల్గినందుకు తృప్తికల్గింది. నాకో పేపరైనా ఎందుకు పంపలేదా అనకుంటూ యింటికి వెళ్లి విచారించాను. నిన్నో మొన్నో వచ్చిందో పేపరంటూ కవర్ పేజీ కొన్ని కాగితాలూ చిరిగిన పేపర్ యిచ్చారు యింట్లో. తిరగవేసి చూద్దునుగదా దాంట్లో ఆనెలలోనే ప్రకటితమయిందా కౌటిల్యుని అర్థశాస్త్రవిమర్శ. అసలా పేపరు నేను పఠనాలయంలో చూచివచ్చిందిగాదు. మా యిద్దరికీ బుద్ధిమంతుడైన మరో మహనీయుడు తోడు దొరకడంవల్లా, నేను ఎలాగో ఈనాడు ఒకటా రెంటా రచయిత నవటంవల్లా నన్ను నేనే ప్రశంసించుకుంటూ ఇలాటి రచనలకికముందు గట్టి ప్రయత్నం చేస్తున్నాను. కాలం అనంతం కాకుండానే, పృథ్వి విపులం కానక్కరలేకుండానే నాతో సమానధర్ములు పుట్టనే పుట్టిరాయెను!


సర్వోత్కృష్టమైన

"కానన్ దేవన్"

టీ మాత్రమే త్రాగండి

Kanan Devan Tea

KANAN DEVAN TEA

Quality Production

చీఫ్ ఏజంటు: కర్నూలు, అనంతపురం, కడప & చిత్తూరు జిల్లాలకు

కె. ఎ. జోషి, అనంతపురం.

టోకు వ్యాపారస్తులకు విశేష సౌలభ్యము

వివరములకు నేడే వ్రాయండి.